1788/Roy

894 . 3[illegible]
[illegible]

Acc no: 18357

శ్రీ విశ్వవిజ్ఞాన విద్యాధ్యాత్మిక పీఠము
పి ఠా పు ర ము

త త్త్వ ప రి బో ధ ము
గురువారం సభాకార్యక్రమము

ప్రార్థన

గురుర్బ్రహ్మ గురుర్విష్ణు
గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ సద్గురవే నమః

గీ. జ్ఞాన మజ్ఞానములమధ్య, గ్రాలునన్ను
అన్నపానాలకై అంగ, లార్చునన్ను
బహుళ తాపత్రియంబులఁ, బడయునన్ను
దుఃఖ చికిత్సా ధనంబునై, దొరలునన్ను
ఎటులఁగాచెదవో నీలోన, నెటుల జేర్చుకొందువో
దేవ నేను నీ, యందె భారమాని
అర్థించుచుందురే, యంబవళ్ళు
నిన్నె వీక్షించుచుందునే, తెన్నుకన్ను

మలపిచూచిననీరూపె , కానుపించు
నిలచి కాంచిన నీ కాంతి , వెలుగుచుండు
పిలచి చూచిన నీ పేరె , పలుకు చుండు
నీవె సకలంబు నీ యందు , నేను గలను

వెదలజాలని పాతాళ , వీధులందు
చేరసేరని ఆకాశ , సీమలందు
ప్రాకనోపని జలధిగ , ర్భములయందు
నీవే యున్నావు నాయందు , నీవులేవె.

సాంధ్యరాగముల యందును , షస్పులందు
కిసలయంబుల యర్రని , ప్రిసవములను
సానువులఁ బారెడు నదీ , సలిలమందు
తరచు నాగుండెలోని ర , క్తమును పిండి
పూతపూసితివాలేద , పుడమి నన్ను
బెట్టుకష్టాల నే లెక్కఁ , బెట్టునెడల
ఏది విశ్రాంతి నీ ధ్యాన , మే సమాధి
ఏది యవధి నీ పూజె య , భీష్టసిద్ధి
వేఱు గత్యంతరములేదు , వెదుకరాదు.

శాంతి గీతాలుపాడు శ , కుంతలములు
ప్రకృతి సతి రిక్కలను తలఁ , బ్రాలు జల్లు
నగములొాగి లేచి నీ మహో , న్నతికి మ్రొక్కు

ఎల్ల లోకాలు నీ యిందు • లేనునీదు
పాదసేవకునై నను • పనికిరానె
వెలచి కాపాడుమనుట క • క్కరకు రానె
చూడుమీ నన్నునటకు నో • చుకొనగలేదె
రమ్ము నాలో వసియింపు మా • లస్యమేల
రమ్ము నాయెట్ట యెదుట కూ • హ్యమ్ము లేల
రేపనునది లేనేలేదు • లేదుతండ్రి.

ఓం యీశ్వరా నీవు అనంతుడవు. అనుపమానుడవు. ఆకాశమువలె నిండి గాలివలె వ్యాపించి భూమివలె చరాచరభూత కోటిని మోయుచున్నాడవు. సూర్యునివలె జగజ్జాలములను వెలిగించు చున్నాడవు నీకంటె ఘనులుగాని, పూజ్యులుగాని, పవిత్రులుగాని ఎవరునూ లేరు స్వామి నీ మహిమ. నీ శక్తి నీ వైశాల్యము. నీలోతు నీ సర్వజ్ఞత్వము తెలిసిన వారెవరునూ లేరు నీవు సృష్టిస్థితిలయములకు మూలమై జ్ఞాన అజ్ఞానములు. కలిమిలేములు, ఘనాధికములు, బంధమోక్షముల కతీతమైన నీ నిజతేజము ఎల్లమానవ జీవకోటికిని ఆధారభూతమై ప్రకాశించు చున్నది. స్వామి నిన్ను నమ్మినవారు నశించరు నిన్నుధ్యానించు వారికి దుఃఖములులేవు. నిన్ను మనస్సులో నుంచువారికి భయము లేదు. మేము పామరులము దీనులము నీవే దిక్కనినమ్మియున్న భక్తులము మా భారము కర్ణధారునివలె నీపై వేసుకొని మమ్ము మాయ యందును, పాపములయందును హింసలయందును పోని

య్యక నీతత్ర్వతి పాదక(జయినమహావిశ్వమునందు సత్వదావిలిపి నీదయాయను సర్వశేచనమున మమ్ము పునరుద్ధరించి. మా కష్ట ములను తీర్చి. మా అజ్ఞానమనే చీకటిని తొలగించి. మా పొర పాట్లు మన్నించి స్వామి మమ్ము అన్ని విధాలకాపాడి సంరక్షిం పుము తండ్రి స్వామీ నీవు దయాళువు దీన రక్షకుడవు దేవాదిదేవు డవు సచ్చిదానందస్వరూపుడవు. ఈశ్వరుడవు నీకు మా నమస్సు లగుచు గాక !

—❋—

మంత్రపుష్పం

సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువమ్:
విశ్వం హూస్సేన్‌షా సద్గురు దేవమక్షరం పరమం పదమ్
విశ్వతః పరమాన్నిత్యం విశ్వం హూస్సేన్‌షా సద్గురుంహరిం
విశ్వమేవేదం పురుషస్తద్విశ్వముపజీవతి.
పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శ్వాశతగ్ం శివమచ్యుతమ్॥
హూస్సేన్‌షా సద్గురు మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్.
హూస్సేన్‌షా సద్గురు పరంజ్యోతిరాత్మా హూస్సేన్‌షా సద్గురు పరః
హూస్సేన్ షా సద్గురు పరబ్రహ్మ తత్త్వం హూస్సేన్‌షాసద్గురుపరః
హూస్సేన్‌షా సద్గురుపరోధ్యాతా ధ్యానం హూస్సేన్‌షా సద్గురు పరః
యచ్చకించిజ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేపివా.

అన్తర్బహిశ్చతత్సర్వం వ్యాప హుస్సేన్ షా సద్గురు స్థితః
అనన్తమవ్యయం కవిగ్ం సముద్రేన్త విశ్వశంభువమ్॥
పద్మకోశ ప్రతికాశగ్ం హృదయం చాప్యదోముఖం
అధోనిష్ట్యావితస్త్యాన్తే నాభ్యాముపరితిష్ఠతి॥
జ్వాల మాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్
సన్తతగ్ం శిలాభిస్తులంబత్యాకోశసన్నిభం
తస్యాన్తే సుషిరగ్ం సూక్ష్మం తస్మింత్సర్వం ప్రతిష్టితమ్॥
తస్యమధ్యే మహానగ్నిర్విశ్వార్చిశ్వతో ముఖః
సోగ్రభుగ్విభజన్తిష్టన్నాహార మజరః కదిః
తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మయస్తస్యసంతతా.
సంతాపయతిస్వం దేహమాపాదతలమస్తకః
తస్యమధ్యేవహ్నిశిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః
నీలతోయదమధ్యస్థావిద్యుల్లేఖేన భాస్వరా,
నీవారశూక వత్తన్వీ పీతాభాస్వత్యణూపమా
తస్యాశ్శిఖాయామధ్యే శ్రీ హుస్సేన్ షా సద్గురు వ్యవస్థితః
సబ్రహ్మసశివస్స హరిస్సేన్ద్రస్సోక్షరః పరమస్స్వరాట్॥
ఓం విరాట్ పురుషాయవిద్మహే శ్రీ ఉమర్ ఆలీషా సద్గురు స్వరూపాయ ధీమహి
ఓం విరాట్ పురుషాయ విద్మహే శ్రీ హుస్సేన్‌షా సద్గురు స్వరూపాయ ధీమహి

ఓం విరాట్ పురుషాయ విద్మహే శ్రీ మొహియద్దీన్ బాద్షా సద్గురు
స్వరూపాయ ధీమహి

తన్నో శ్రీ ఉమర్ అలీషా సద్గురు ప్రచోదయాత్

తన్నో శ్రీ హుస్సేన్ షా సద్గురు ప్రచోదయాత్

తన్నో శ్రీ మొహియద్దీన్ బాద్షా సద్గురు ప్రచోదయాత్.

ఓం నమస్తే ఓం నమస్తే నమః

ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః

—✽—

గురువు

బ్రహ్మజ్ఞాన ముపదేశించువాని కాప్తుఁడందురు. ఆప్తుఁడన మంచి చెడ్డలయందుఁ దోడ్పడువాఁడును భేషజము లేనివాఁడును అని యర్థము ఒక శిష్యునికొక గురువీశ్వర సాక్షాత్కారముపదేశింప నాతనికి గేదె కనిపించినది. గురూజీ ! నాకు గేదె యగుపడుచున్నది ఈశ్వరుఁడగుపడలేదని చెప్పినాఁడు.

గురువు విని నీవు పూర్వాశ్రమమున గేదెను మేపినావు. అని చెప్పి వానికాభ్రాంతినుండి తొలఁగించెను. గురుశిష్యులకంత స్వతంత్రత యుండవలయునని భావము. చీఁకటిలో చిన్నవస్తువు దీపము కన్నులు నున్ననగుపడును. దీపము పెట్టి కన్నులు

మూసినను కన్నులు విప్పి దీపమార్చివేసినను వస్తువగుపడ నేరదు. అట్లే దీపమువలె గురుని సహాయమున శిష్యుఁడీశ్వరు నెఱుంగవలయును. ధ్యానసమాధిలో గురువును నెదుటను చూడ వలయును. ఆ దృష్టి ఆలాలగ్నము చేసితే గురువగు పడును. ఇది మొదటి (Stage) రంగము.

మంత్రము

బ్రహ్మజ్ఞాన సాధనమునకు మంత్రము అక్షరాభ్యాసము వంటిది "గాయత్రి" "కల్మా" ఇవే మంత్రములు. మంత్రమువలన ఈశ్వరరూప నిష్పత్తిని ప్రతిపాదించునవి ఇవి పూసలలోని దారమువలె భక్తులను నొకటిఁగా జేయు కట్టుతాడు సూదంటు రాతినంటిన సూదు లొకదాని నొకటి యాకర్షించినట్లు దీనివలన సంఘీభావమును సుస్థిరచిత్తము (Concen-tration) కు దురును మానవునిలోని విద్యుచ్ఛక్తి (Electricity) సుషుమ్నా (షారగ్) నాడి యందున్నది. ఆద్వారము తెరచి పరమార్థమునందంధకారము లేకుండసేయు దీక్షకివి సాధనములు భవసాగరము దాటుటక మంత్రము పడవ వంటిది.

గాయత్రి॥ ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో
యోనః ప్రచోదయాత్ ॥ యజు॥ ౩౬ మం ౩ ॥

కలామ్మ॥ లాఇలాః ఇల్లల్లా
మహమ్మద్ రసూ లిల్లా॥

భాండశుద్ధిలేని పాక మపూజితమైన తెలుంగున సద్గుణ సంపత్తి లేనివానికి బ్రహ్మవిద్య రానేరదు. ఒకగురు సంప్రదాయమునకు జేరిన వారందఱొక చెట్టునకుండు శాఖలవంటివారు ఏవంక వ్రేళ్ళ కేమాత్రము నీటిచెమ్మ లభించినను నది చెట్టంతకుఁ జీవరాకుల రాఁక పచ్చబాఱఁ జేయునట్లే శిష్యుఁడు తపస్సు చేసినను ఆ తపోఫలశక్తి యెల్లరకుగా సంతకాసంత పంచఁబడునని యెఱుంగ వలయును. మఱియు తపస్సుచేసినవారి క్షేమము తఱుఁగదు.

—❀—

శ్రీ

ప ర త త్త్వ కీ ర్త న ము లు

హాయరీరాగము - ఆటతాళము

ఘనశక్తి యుక్తుడవు - నన్ను బ్రోవుమీ పెద్ద
పనిగాదు భక్తుడను - గురురాయా ॥గురు॥
మును నీవిరాడ్రూప - మున జగముదయించె
గను నే నన్యుడగాను - గురురాయా ॥గురు॥ 1

క్రింపుమీదెఱుఁగని - కందూలతోఁగూడి
నింబాల పాలై తి - గురురాయా
అందమైన సదా - నందయోగమగ్న
మందుంచి నన్నేలూ - గురురాయా గురురాయ ॥ 2

నాదమె నరుఁడు చి- త్స్వధాన మెఱిఁగిన
వాదాము లడుగంటు - గురురాయా
మోదాముతోబిందు - పాదామె కళ ప్రణవ
పాదోధి యెదఁజూపు - గురురాయా ॥గురు॥ 3

భుజములె నయనాము - లజునీదె యెఱుక నీ
సృజనమె వాక్కూలు - గురురాయా॥
నిజజీవ స్థానాము - నీదే భావము నాది
భజియించు నను బ్రోవు - గురురాయా ॥గురు॥ 4

సాహస్రాతము మించి - యూహించి చూచితే
దేహ మధ్యమునందు ।గురు।
సోహంబనియెడు ఆత్మ మోహరహితమై సం
దేహము లడగించె - ।గురు। 5

ఎందెందు వెదకీన - నందందె గలవని ని
న్నందా రందరు గాదె - గురురాయా ।గురు।

డెందంబులో జీవి - చందంబుగా వెల్గ
చుందావు రేపగలు - గురురాయా ।గురు। 9

పదద్వందములు వాయా - పదమూలె శి తనువు
మొదటిప్రణవము జూడ - గురురాయా
సదయ యాఖైలలీషా సామి మొహియదీన్ బాషా
ముదమారఁబ్రోవుమీ గురురాయా ।గురు॥

కావేరిరాగము - ఆటతాళము

నన్నుతించెదను నాగురుని నన్ను
మన్ననతో బ్రోవు మనుచు వేఁడితిని ।నన్ను। 1

కన్నెడ సేయవద్దంటి నన్నా
సన్నూని దయఁజూడు - పన్నగభరణా
పన్నగ పాపహరణ - ఉన్నతదీవ శరణా
ఉన్నూని నన్నేలు కరుణ - ।నన్ను। 2

నిన్ను నమ్మితి భ్రమ బాసితిని నన్ను
నిన్నాని దెలిసి నియమమ్ముచె గొలచి
కన్నుల నడుమా నిలిచి
తెన్నిదియాన తెలసి

నన్నాశ్రయించితి వలసి గాన
విన్నాణమౌ మతిని గలిగి తలవంచి ||నన్ను|| 3

పొందితి రాజయోగంబు నందు
జెందిన సాంఖ్య తారక యమనస్కంబు
లందిన యా యోగంబు
నందలి యనురాగంబు
చందంబు నేనై కరంబు
బిందు నాదంబు కళజీవినై యోంకారంబు |నన్ను| 4

అయమాత్మ బ్రహ్మమందురు. దాని
మయ మహామస్మి బ్రహ్మమనియు బల్కుదురూ
తయభక్తు లెఱుంగరూ
త్రయజ్ఞాన మెఱుంగారు
త్రయగుణ్యరహిత మెఱుంగారు ప్రజ ని
స్త్రియ గుణ్యపథవిచరితా మనుచు నేరు |నన్ను| 5

ఏక ప్రకాశ సర్వేశా సకల
లోక సహకార గురువా ఖైలలీషా
చేకొని మొహిదీన్ బాషా
సాకుల ధరవిశేషా
స్తోకైక జ్ఞానమనీషా ఎల్ల
శోకంబు లుడుపుము భక్తైకపోషా ||నను|| 6

సావేరిరాగము — ఆటతాళము

గురుని గోరవలెరా తత్వము
మఱుగును గనవలెరా
గురుని గోరవలె మరుగును గనుటకు
దురిత భవంబుల దురిమి మనంబున ॥గురు॥ 1

చారుతరంబైన ఆత్మా
కారా కారమున
తారక సాంఖ్యము తరచి తరచి మది
సారె సారె కమ నన్క్రుపదంబున ॥గురు॥ 2

నరజన్మ మెత్తి హరిని
నరయలేని తిత్తి
పురుగు సుమీ భారత యితి హాసము
తెలిసిగి వచియించిన నేమి ఫలంబగు ॥గురు॥ 3

ఆరు గుణము లణచి ప్రకృతిని
వేరుజేసి నిలిచి
తారక మందున తత్వము గనుగొని
నేరచి యెఱుకలో యెఱుకను నిల్పియు ॥గురు॥ 4

తరముగాని తత్వం పదముల
నరయ మిట్లు సత్యం
బెఱిఁగిన వారికి నరకము లేదిక
పర బ్రహ్మమగు ప్రత్య గాత్ముఁడగు ।గురు। 5

మహి యాఖై ల లిషా కరుణకు
మొహియదీను బాషా
శిరమిడి వెరువక స్థిరమై పరమై
పరం జ్యోతియై పరఁగిన విధమిది ।గురు। 6

పీల్వారాగము - ఆటతాళము

ఓం కారమే జేవమనుచు నమ్మి
నాకారమునను వీక్షించు
ఏకమౌను నీలో ఆకారమును బొంది
ఆకంటినడుమ నీ
వఖిలామై నిలిచెదవు ।।ఓం। 1

ఓంకారమునకు నాదామునకు భేద
మున్నా దేమిటో తెలియ వలయు
ఓంకార మిహమగును నాదాము నీవగును
శంకలెంచక తనుతాసాధించిజూచితే ।ఓం। 2

తొలిజన్మ పదము లన్నిటిని తలఁచి
తలఁచి నే జాలి నొందితిని
ఇలకొన్ని జన్మములు ఈజన్మమున జరిపి
తెలివిలోపల తెలివై తేజాము కనుగొంటి ।ఓం। 3

ఆది యనాది మర్మంబు తెలిపి
సాధించి గనుట ధర్మంబు
బిందు బీజము నందు నీవై నిలచి నాద
మందు లగ్నంబై యా నందాము నొందెదవు ।ఓం। 4

నేనై నను జూచు చుంటిని ఆఖై
లలి గురు నచట గంటిని
జ్ఞానసమాధి మొహియుద్దీన్ బాషా పం
ధాన ధ్యాన మిదియె తర్కించి చూచితే ।ఓం। 5

జంఝూటిరాగము – ఏకతాళము

శ్రీగురు ఓం, శ్రీగురు ఓం, సత్యము చిత్కళానిధి ।శ్రీ।
సరణి చరాచర స్థూల సూక్ష్మం బం
ధుర శరీర శ్రీ ।శ్రీ।
అక్షయుఁ డవ్యయుఁ డక్షరుండు బహు
సాక్షిపుండవు ।శ్రీ। 1

శిక్షమాని రక్షణఁ జేయుటకు
దీక్షవహింపుము ।శ్రీ॥ 2

లక్ష్యభావమీక్షించి నప్పుడు
సూక్ష్మ కరుండవు ॥శ్రీ॥
వక్ష్యమాన స్తోత్రములుజేసిన నొక
యక్షరము దొరకదు ॥శ్రీ॥ 3

ఈక్షితి దయ నీక్షణ జేసి సు
భిక్ష మొసంగిన ।శ్రీ।
పక్షపాత మేటికి రక్షకుఁడవు
దాక్షిణ్య నిధీ ।శ్రీ। 4

యక్ష కిన్నరులు నుతించిరి యే
కాక్షరి నీ వని ॥శ్రీ॥
కక్ష కలిగి కలిని సంహరించిన
సాక్షాత్కాలికము ॥శ్రీ॥

త్రయవస్తుల త్రిగుణంబుల
త్రయ మూర్తుల కతీతుఁడవు ।శ్రీ।
త్రయీ స్వరూపుఁడ త్రికూట నిలయుఁడ
త్రయంబ నుతుఁడవు ॥శ్రీ। 6

చిదా నందుఁడవు బుధానుమతుఁడవు
సదా శివుండవు ।శ్రీ॥
ముదావ హుండవు శ్రుతీ ప్రసిద్ధుఁడవు
హృదంత రాళుడవు ॥శ్రీ। 7

నవలేషములై యవని నవతరించిన
రవి తేజుఁడవు ।శ్రీ॥
నవ బ్రహ్మ నవ సంస్కార నఫీ
నవేనాధిపతీ ।శ్రీ। 8

శరణు శరణు శ్రీయాఖై లలీ గురు
చరణాబ్జములకు ।శ్రీ।
మురయుచు వేడెదు మొహియదీన్ బాషా
వరద భజించెద ।శ్రీ। 9

జాలికాంభోజిరాగము–ఆదితాళము

మాయా జాలములోను మఱుఁగై యున్నవాని
మహిమ దెలియనైతినే అమ్మయ్య 1

కన్నవారి రిల్లాని మన్నానఁజేసితి
ఏన్నాటి కరుగానుగా ।అమ్మయ్య। 2

మాసములు పది రెండు
మోసి గని పెంచినను
బాసి తత్తని తిడితీవి ॥అమ్మ। 3

బొమ్మ నిట్టాటలను బొమ్మ రిండ్లను బెట్టి
సొమ్ములనిడి చెప్పితి ।అమ్మ॥ 4

ప్రకృతి సఖులను గూడి
వికృతి జెందితి గాని
సుకృత మెఱుఁగ నైతినే ॥అమ్మ। 5

ప్రికృతి సఖులన శబ్ద
స్పర్శాది పంచకమె
సుకృత మేనవి యెఱుఁగూటే ।అమ్మ। 6

ఆదినేను ఇదినీవు
అనిమోస బుచ్చిరి
అదీ యీది నేనైతిగా ।అమ్మ।

సహజా మ నస్కాని
సహ చర్యమునఁ జూడ
ఇహము పరమైతోఁ చెనే ।అమ్మ। 8

సత్య మిదియని తెలిసి
నిత్య ధ్యానము నిలిపి
ప్రత్యగాత్మయి యుంటినే ॥అమ్మ॥ 9

తానె తానను తత్వ
జ్ఞానాము తెలియకను
హాని నోముల నోచితి ।అమ్మ। 10

మహి నాకై లలి గురుఁడు
మొహియదీన్ బాషాను
మహిమ బ్రోచుట వింటినే ।అమ్మ। 11

సావేరిరాగము - ఆటతాళము

గురుని దెలియని జన్మ మెందూకు
ఓ వెఱ్ఱి మనసా.

గోప్య మెఱుఁగని జ్ఞాన మెందూకు
గురుని దెలియని జన్మ మెందుకు
గోప్య మెఱుఁగని జ్ఞానమెందుకు
హరిని దెలియని యాత్మ యెందుకు
విరసవంబై నిష్ఫలంబౌ ।గురు 1

ఎన్ని జన్మము లెత్తితేనేమి
గురువరుని పదములు
సన్నుతించని వరుని గతియేమి
అన్నవినుతన్మయుడవై తా
మన్ని సకలము తానెతానై
కన్నులారా జూడకున్నను
ఎన్ని సాధనములను జేసిన ।గురు। 2

తాను తానై నిలచి వెలిగెదవు
తనలోని తత్వము
తరచు గన్నులగాంచి పలికెదవు
పూని సద్గురు పాద సేవను
మోహమున కడు జేయ నేర్చిన
జ్ఞాని మోక్షము బొందగలుగును
వానిదే జన్మంబు నిక్కము ।గురు। 3

గురువరేణ్యుని కరుణతోడు తను
వీక్షించి యొసంగిన
గూఢమంత్రమె ముక్తి నిచ్చును
హరిని గనియెడు దారి దొరకును
దురితములె కడు జేయుచుండిన
దొరకునే హరిమరుగు నరునకు ।గురు। 4

నేను నేనని వాద మాడెదవు

దేహంబు విడిచిన

నేను ఏమైపోవు టేరుగావు

గాన శ్రీయాభై లలీగురు

ధ్యానమందున నిలచి జీవ

జ్ఞాన మెఱింగిన పద్మనాభు ని

ధాన మిదె వేరెమి యున్నది । గురు । 5

తత్త్వ సందేశము

తత్త్వము

వెఱ్ఱులై తిరిగెదరు జనులారా
నిజమింత దెలియక వెఱ్ఱులై తిరిగెదరు జనులారా
మఱ్ఱికిరువది యైదుకొమ్మలు
తొఱ్ఱ లారయతొమ్మిదున్నవి
పఱ్ఱు పఱ్ఱు న తిరుగుపక్షి
తుఱ్ఱు మని పోతెను మిథ్య ।వె। 1

ఏడు కొండలచుట్టి కుండలి
పాడుచున్నది ప్రణవనాదము
తోడనే మనసనెడు చేటిక
యాడుచున్నది జీవనాటిక ॥వె। 2

పంచకోశము లనుసరించి
పంచవాయువులను నటించి
పంచవిషయములను కలంచి
సంచరించెడు హంస నెఱుగక ॥వె।

సుందరంబగు సరసులోపల
మందిరం బొక టున్నదాదిగో
అందులోపల వెలుగు దీపము
ముందు నిలచిన చక్రి నరయక ॥వె॥ 4

ఒక్క చూపునందిగాంచితేను
ఒక్క మాటను తెలిసితేను
ఒక్క జ్యోతిని నిలిచితేను
నిక్కముగ తను దెలియఁగలరు ॥వె॥ 5

చంద్రుఁ డెవరు చుక్క లెవరు
ఇంద్రుఁ డెవరు ఈశుఁ డెవరు
ఇంద్రియంబులు కట్టిచూచితే
యిన్ని తానై యుండలేద ।వె॥ 6

బంతిచెట్టు పసరుదైనా
బంతిపువ్వు పసిమిఁదౌను
అంతె చూడు నరుఁడుగూడ
వింతగా హరి యగును నిజము ॥వె॥ 7

నీటిచుక్క ముత్యమైతే
తేటిమెంగిలి తేనెమైతే
నూటితప్పని గురుని మంత్రము
కోటిసూర్యుల కాంతికాద ॥వె। 8

బురదలోపల పద్మమైతే
ఉఱుములోపల మెఱుపు మెఱిసితె
తరువులోపల నగ్నియుంటె
నరునిలో దేవుండు గలఁడు ।వె। 9

ఆకసంబున నల్లమబ్బు
తోఁకచుక్కను తళుకుబెళుకు
వేకువందున నెఱ్ఱకాంతి
మీకు సంసారంబు లంతె ।వె॥ 10

ఒకటిలో నొక సంఖ్యయున్నది
ఒకటిలేక సంఖ్యలేదు
ఒకటి పుట్టిన చోటు మనకు
ఊహకూడ చొఱకయున్నది ।వె। 11

Acc No. 18354
894.8131
UMA

ఆదియందున నీవె యుంటి ద
నాదియందున నీవె గల వా
వేదభావము తెలిసితే వి॥
ఖేదబ్రిహ్మము తానెగాదె ।వె॥ 12

5-200

దీనిభావము తెలియవలసిన
పూని ఉం రాలీష కవివలె
జ్ఞాని శ్రీయాఖై లలీగురు
స్వామి పాదము బట్టవలయును ॥వె। 13

జీ వు ని క ధ న ము

జీవుని కధనము జెప్పెద వినుము
ఈ విశ్వమును జేఁరగ వచ్చిన త్రోవ ।జీ।

ఆ విరాట్టునుండి ఆనాఁడు తెగిపోయి
ఆవిర్భవించి మర్త్యాకార మందఁగ
చావు పుట్టుక లనెడు ద్వైధీ
భావములఁ బడి జడునికైవడి
కేవలాజ్ఞానాంధకారమె
తావలంబగు తనువు తానను ।జీ। 1

ఈ పంచభూతాల నిమిడిన విషయాల
ప్రాపుజేరి ప్రపంచములోపల
ఆపద లనుభవింపగను జన్మించి స
ద్రూపము చెడి యేదో రూపము గైకొని
కాపురము జేయుచును సతి సుత
రూప తాపత్రయములను బడి
ఆ పరబ్రహ్మస్వరూప మ
హా పదార్థము మఱచి తిరిగెదు ॥జీ॥ 2

శారీరకపు సౌరు కారణమగు తీరు
కోరి పుత్ర దారేషణావస్థల
మీరఁగలేక సంసార ఘోర పారా
వార మీదు దారి నేరక గాఢాంధ
కార మగు ప్రారబ్ధకర్మా
గారమున జడుఁ డగుచు తొంబది
యారు చక్రము లున్న తనువును
ఈ రథంబును నడుపుచున్న ।జీ।

రేలని పగలని కాలచక్రములోని
క్రీలు తెలియలేక కార్తిపాలై కల
కాలము విషయసౌఖ్యాళి నోలలాడి
యీ లోకమే నిజమం
నాలోచించి యెపుడో
కూలి యీ తిరుగలిసి బోలెడు
కాలనిహాతిని బూడిదై తుద
ధూళిధూసరములను గలసి వి
శాల విశ్వము విడిచిపోయే ।జీ॥ 4

మాయయు ఆ ప్రతి ఛాయయు గల యుపా
దేయమైన యీ కాయమే యీ యవి
ద్యాయుత మగు దేహావరణ విక్షేప
మై యొప్పు; కూటస్థమై యున్న పరమాత్మ
కి యుపాధియు నింద్రియంబులు
నీ రజస్సత్వాది గుణములు
నే యవస్థల నంట కిడి జల
తోయజంబుల తీరు దనరు ।జీ।

అణురూపముగ మారి జనని గర్భముజేరి
జననమొంది బాలేందు బింబాకృతి
దినదినము పెరిగి జీవన నాట్యరంగమున
జని కాలుమోపి నర్తనము జేయుచు స్వీయ

ఘన మహాచరితంబు బాడుచు
వినుచు నీమూన్నాళ్ల బ్రతుకును
గనుచు విది తనదనుచు తుది కల
గను విధంబున విడిచి నడిచే ।జీ॥ 6

ఈ కర్మవాంఛల చీకాకుపడి చాల
శోక మోహ భయైకమౌ నూహల
ఆకాశమునకు భూలోకంబునకు తాళ్ళ
తోకట్టి యూఁగ ప్రాకి ప్రాకి యెపుడో
ఈ కళేబర మిచట విడచియు
నాకమున కేకాకియై యా
భీకరములగు పథములను బడి
పోక మునుపే తెలిసికొనుటకు ।జీ। 7

ఆఱాఱు తత్వాల మీఱిన యోంకారా
కారమైన యాకారమే జీవుడు
ఆరూఢి సుషుమ్నాదారి నివ్వరిముల్లు
తీరు మెఱయుచు హరిని జేరు ధారణయందు
ఆ రహస్యము తెలిసి ఉమ
రాలిషాకవి వలెను సాధకు
డాఱితేఱి వివాద మఱచియు
నూరకొను నానందమందుచు ।జీ 8

సురటరాగము - ఆదితాళము

కోరివిసుము తత్వచరితము జేసి
నిజధర్మమిది మదిని మీరి
పారమార్థిక చ్యుతుడుశరీరి
మాయతో ప్రపంచము జేరి
సారహీన సంసృతిలోన జారి
ప్రకృతిలో బడివై రి
వారములకుఁ జిక్కి నరుఁడై
దారపుత్రులో యనుచు మూర్ఖుఁడై వారి
హితమరయుచు పరము కరిగెను
దారేమి నారయక యవిద్యను ।కోరి॥ 1

మట్టి వంటి తనువు
స్థిరమని
పట్టి ప్రేమ విడవు-దీని
గుట్టు తెలియలేవు- దేహము
వట్టిరోగము లనెలవు-ఇది
పుట్టిమెఱవు రీరి దోచిపోవును
ఇట్టిమాయమగుచు నొక్కత్రుటియే
పట్టదు నిక్కము నిజరూప మెఱుగులే
వట్టినరుఁ డిధోగతిని బడి వి

రాట్టయిన యాత్మను సవినగతి
గిట్ట భవసముద్రమున నిడి
మట్టయిచని తిరిగి మర్త్యుడై
పుట్టును యధాస్థితి నింద్రియముల
తట్టు జేరతున్న తానెంవంతను యోగదీక్ష
నెట్టు యార్ధిక విషయవిరతి
మెట్టి స్వప్రకాశ బ్రహ్మఁడౌ తుద
ముట్టన్ జనఁడు జీవుడ హరియయి ।కోరి॥ ౨

కాల వశముచేత కర్మ
కలాప భీతచేతసుఁడవై
తేలలేక పాతకాంబుధి
గూలి పోయితివి ప్రేతవై
తేలి తొంటి జన్మములను గని
జేలవై విచారపడి కడచి యీ
వేల నిజసదనము జని గురునిగని
తెఱఁగి చూపుదెలిసి గుణ మి
శ్యాలాలసత్వ మణఁచి శమదమ
శీలాన్వితుఁడ వగుదు వలదే
సాలాగ్రంబున వేణునాద
మాలాపనంబు సేయు చక్రియ
నాలోచిత మనస్కు లీరహస్యము
అలోకనసేయ రిదెతపసు

మాలికలను ద్రిప్పుకొనిన మనసు
మాలిన్య మరుగ దెప్పుడి దె తెలవు ॥కో॥
మంద బుద్ది గాక
ఇంద్రియ
కంధములను జొఅక
మోహ
స్పందితుండు నగుచు చెందక
డిందివిషయ విహ్వాలుఁడు గాక
అందరాని యమస్కాపదము మొద
లంది తృప్తి బొంది తాను తానై
యుండునందు నొక్కరీతి వెలిఁగి ఖ్రిహ్మ
నంద పందవి గని చిత్ప్రకాశుఁడవి
చిందాత్మకుఁడు పూర్ణుఁడగుఖుఁడు
వందితుండు నిగమునుతుడు స
నందానేక ఋషుల పోలిక
నంది జడత బాసియుండు న
మంద దివ్యసుఖము జెందు జన్మల
నందఁబోఁడు యధేచ్ఛగాఁ దిరుగు
సందియంబు లేదు ముక్తి విధమిల
కుందకను కృతార్థుఁడై చనుము ॥కో॥

ఆదియందు నీవె
ఆ య

నాది యందు నీవె

యిటుపై

యాదిమధ్య లయుఁడు నీవె
నాదమై యనంత మహిమా
పాదుడై తనువు గరిగిన పోయిన
భాధితుండు గాక శిధిల ఘోరపరి
మాదమౌ యవస్థలుడిగి జ్ఞానో
పాధికుఁడ వగుచు స్వప్రకాశమతి
మోదావహము నైన తన్మయ
సాధకమున నగుపడెడు పద
చ్ఛేదం బైన ప్రతిపదార్థ మ
భేదబుద్ధి తాను గాగ వి
వాదమణఁచి యంతరాత్మ ।సోహం॥

పాదద్వయము జపము సేయ కృత
సాధకుండు జ్ఞానమూర్తి యెచ్చట
పాదముంచు వచ్చట స్వరాజ్యమగు ॥కో॥

ంచభూత మయుఁడు

ఈశ్వరుఁ

డంచు తెలియు నరుఁడు

తానదె

యంచు చెప్పగలఁడు

తానుతాఁ

గాంచి యేమఱియు నతఁడు తీ
క్షించు నీమహా యజాండబాండము
మంచుబిందొవో యన పరి
కించు, సమంచితమగు చరాచరము లెద న
ర్ధించి, మేఘములలోన మెఱసి వ
ర్షించి, ననీసలలమై పర
తెంచి, కుసుమ సౌరభముల
పొంచి, ఉండు కోటి లోపల న
లంచి, రవియై రవికంటెను
మించి, యొక్క అణువై భువి కవత
రించి, కోకిలంబునయి వనముల ధ్వ
నించ, పాటపాడి తానె సకల మ
టంచు, నెంచు విశ్వరూపముగా ॥కో॥

ఈ రహస్య మిందు
దెలిపిన
నారు యోగు లందు
ముఖ్యులు
ధీరు లిందు నందు
తెలుపఁగ
గోరుచుందు రందందు
ఈ

దారి నెనసి నితరులు తరింపఁగను సొం
వారఁ దలఁచి దివ్వెదివ్వెను పుట్టి
దారుణమైన తమ సుప్రకాశమైన
తీరున పవిత్రుఁడు హరి ప్రణవా
కారుఁడైన ఆఖై లలీగురుం
డీ శాదాంత మంత ఉమర్
లీషాకవి కొసకగె భక్తి
కారంభ విదూరులకును సం
సారాగ్ని నిమగ్నులకుఁ దెలియ
నేర దిది, యయేయ దివ్య
స్ఫారం బై సువి
చార మతీంద్రియా రుసం
స్కార చారువేదాంత తత్త్వార్థవి
ద్యారాజ పదము బొందు మట ।కోరి।

రారేమి అక్కలారా
ద్వారాలు తీయరేలా
కూర్చిరుండాకలి కల్కికి
ప్రారంభమయ్యె
పోరు మిన్నులు ముట్టఁగ ॥రా॥

నిప్పులు గురిసె నభము
అప్పుల ముంచె జగము
విప్పి విప్పని బందాలు
తప్పించుకొనుచు
చప్పు చప్పున పరువెత్తి ।రా। 2

ఏళ్ళన్ని పొంగె నందు
ఊళ్ళన్ని మునిఁగే ముందు
బళ్ళబాజులు కల్గు నా
కళ్లా వెళ్లఁడు బైటకు ।రా। 3

చీఁకట్లు దిశలు నిండె
వాకళ్ల మంచు పండె
వేకువ యింక రాదేమో
ఆకాశవీధి
తోకచుక్కలు కన్నారా ॥రా॥

నాగళ్లు దున్నినట్టి
రాగాల మబ్బు మళ్ల
దాఁగె చంద్రుడు మింటను
ఆ గంటలోనె
తూఁగి చుక్కలు రాలెను ॥రా॥

చదలేటి యంచపిండు
కదలేటి మబ్బుకొండ
కెదురు ఱెక్కలు ఉవ్వఁగ
రుధిరంబు గురిసె
వదులై లోకము ముంచఁగ ॥రా॥ 6

పాఱేటి యేటియడుగు
జాఱేటి నెలల వెలుఁగు
తేఱి చూచిన చెంగలువ
గోరింటలోను
దూఱి నింపెను నెత్తురులు ॥రా॥ 7

పాతాళవీధి కేగి
లోతైన జలధి దాఁగి
భీతిఁగలిగెడు లోకాల
కేతెంచి వచ్చె
దూత కర్ష్యము లియ్యరె ॥రా॥ 8

కలి కల్కి యుద్ధమంతె
తలకట్టు విప్పి కట్టె
కలికి కెంతటి రోషమొ
ఆల యాదిశక్తి
చలము గెలిచెను చూడఁగా ॥రా॥ 9

— ధ్యానము —

అజ్ఞానపు తెరలోనాః హరి తోచెను చూడు
జిజ్ఞాసను మబ్బున నెలః చెన్నారెను నేడు 1

కన్నీళ్ళను దావాగ్ని। కణజాలము గలదు
ఛిన్నల యెదరుధిరములో। కెరటంబులు గలవు 2

రాధానయ నాబ్దములకు రవియుదయించినను
మాధవు దే యగపడు విను। వీథులువెలు గ గను 3

శుక్తికలో ముత్యమ్ములు। శోభిల్లుచు నుండె
భక్తిని ఉమరలిషాకవి। భగవంతు డె నిండె 4

నిను గనుగొన నా మనము తపించె నన్
గనుగొన వపార కరుణా భరణా ॥నిను। 5

అన్నియు నీవని అర్పణ జేసితి
నన్నెడ ఘాయుట న్యాయమాస్వామి ।నిను। 6

నీలో నే నొక నెరసును కానో
ఆలోచింపుము ఐక్యముజెంద ॥నిను। 3
నావా రెవ్వరు నీవేకావా
ఆవలగల నా తావే నీనని ।నిను। 4

హృదయము వీణాకృతి కృతిపాడుచు
అదె నినుబిలుచు నుంరాలీషావలె ।విను॥ 5

పూజ

విరులు కరముల తెండో
తరియింప మీహృదయ
సరిసి లోపల త్రెఁపి ॥విరు। 1

తెఱచియున్నదిస్వామి। పరమార్థమందిరము
పరఁగు జ్ఞానపుదీప। పంక్తి తమమును బాప
కరుణారసము వెల్లి
విరియుచున్నదిభక్తి ।విరు। 2

తడవేల చీఁకటుల। పడరానికష్టాలఁ
బడిమాయ యమకడలి। కడతేరకున్నారు
చెడనట్టి యీకాంతి
పడవెక్కి దాఁటెదరు ।విరు। 3

చనసేల పాపాల, మనరానిదుఃఖాల
గని కృంగి కృంగి మే। దిని బుట్టివ్యసనాల
మునిఁగిపోవుట చాల
తునిఁగిపోవుట మేల ।విరు। 5

స్వాగతంబిడి చేయి। చాచి రమ్మనుచుండె
ఆ గురుస్థానమున। కాకాంతి ధామమున
కేగి ఉంరాలీషాతో
భాగధేయముగాంచి ।విరు। 3

— హారతి —

హారతి జయజయ హారతి
శ్రీ గురుదేవ ॥హా॥
గై కొనుము స్వామి
నీరాజనములు నీ, పేరు పేరునఁగూర్చి
ఆరాధించుచు భక్తి। నర్పించు కర్పూర ।హా। 1

పరమభక్తులు జ్ఞాన। భరిత సాధ్వీమణులు
కరములు మోడ్చియీ। విరి పళ్లెరమునునిచ్చు ।హా।

పరతత్వ తేజమున వరములు మాకిచ్చి
యరయు ముమరలిషాను। నరసి నట్టుల నిదిగో ।హా॥

తప్పు ఒప్పుల పట్టిక

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
6	1	పాదకబైన	పాదకంబైన
7	13	నాలతో	నీలతో
10	12	షు	ఘ
13	10	ప్రమయ	మయ
14	9	నరజన్మ	నరజన్మం
22	3	ఛే	ఫై
24	1	దిగాంచి	గాంచి
25	9	ద	వ
27	16	కడి	కిది
29	9	హీత	హిత
,,	16	రీరి	రీతి
,,	18	మెఱుగులే	మెఱగలే
30	5	జేరుతున్న	జేరు, తన్న
,,	15	లేల	లీల
,,	18	వలదే	వందే
,,	19	సాలా	ఫాలా
31	11	యిండు	యిందు
,,	12	పందవి	పదవి
,,	13	చిందా	నిందా

31	15	ఋషుల	ఋషుల
32	3	లయుఃడు	లయుడు
,,	5	గరిగిన	గలిగిన
33	6	ననీసలలమై	నదీసలిలమై
,,	9	యించి	టించి
,,	12	చేంచ	నించ
,,	15	దెలిపిన	దెలిసిన
,,	16	నారు	వారు
34	7	కొనకగె	కొసంగె
,,	11	భైసువి	భైనసువి
,,	12	యా	యో
35	8	బాజలు	బాటలు
,,	9	కళ్లావెళ్లుఁడు	కళ్లారజూచి
,,	9	బైటకురా	వెళ్లువెళ్లుడుబైటకు
36	20	పంక్తి తరువాత	ఈ కల్పమంతమొందు క్రిందవిచేర్చుము ఆకల్కి రాజ్యమందు శ్రీకయి ఉంరలిషాకవి కాఖై లలిషుఁ డీ, కథార్థముచెప్పును ॥రా॥
38	,,	యమకడలి	యమకదలి

ఈ పుస్తకములో అచ్చు తప్పులు పడినవి.

మా యందు దయవుంచి

తప్పు ఒప్పుల పట్టిక చూచుకొనవలయును.

నమస్తే నమస్తే నమః ఓం శ్శాంతి శ్శాంతిః

ఈ పుస్తకము అచ్చువేయించుటకు

శ్రీమతి దెందులూరి మహంకాళమ్మగారు

బొండాడపేట గ్రామం

ఆకివీడు తాలూకా,

పశ్చిమ గోదావరి జిల్లా.

ఆర్థిక సహకారము అందించిరి.

వారిని స్వామి సర్వదా కాపాడుగాక.